# ಕರ್ನಾಟಕ ಪ್ರೌಢಶಿಕ್ಷಣ ಪರೀಕ್ಷಾ ಮಂಡಳಿ

ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು–560003.

# KARNATAKA SECONDARY EDUCATION EXAMINATION BOARD

Malleshwaram, Bengaluru – 560003.

## 2020-21 ಸಾಲಿನ ಮಾದರಿ ಪ್ರಶ್ನೆ ಪತ್ರಿಕೆ - 2

## 2020-21 MODEL QUESTION PAPER - 2

**ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ – ತೆಲುಗು** | **ವಿಷಯ ಸಂಕೇತ : 04-L**

**Subject : FIRST LANGUAGE TELUGU** | **Subject Code : 04-L**

**ಅವಧಿ : 3 ಗಂಟೆ 15 ನಿಮಿಷ** | **ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100**

**Time : 3 hrs. 15 minutes** | **Max. Marks : 100**

**ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿಗಳಿಗೆ**

**Regular Fresh**

---

**విద్యార్థులకు సాధారణ సూచనలు :**

1. ఈ ప్రశ్నపత్రిక 45 లక్ష్యాత్మక మరియు విషయాత్మక ప్రశ్నలు కల్గియున్నవి.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు/మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికను జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ట సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదపటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

**I.** **కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి.** **6 × 1 = 6**

1. అమలానురక్తి – ఇది ఈ సంధియగును.

   A. గుణసంధి  B. సవర్ణదీర్ఘ సంధి

   C. యణాదేశసంధి  D. వృద్ధిసంధి

2. నాల్గుమాసాలు – ఇది ఈ సమాసమగును.

   A. ద్వంద్వసమాసం

   B. తత్పురుష సమాసం

   C. ద్విగు సమాసం

   D. కర్మధారయ సమాసం

3. రాధేయుడు – వ్యుత్పత్త్యర్థాన్ని రాయండి.

   A. సుధ చేత పెంచబడినవాడు  B. రాధ చేత పెంచబడినవాడు

   C. సీత చేత పెంచబడినవాడు  D. కైకేయి చేత పెంచబడినవాడు

4. పురము, విమానము, పట్టణము, నగరము – ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి.

   A. పురము  B. విమానము

   C. పట్టణము  D. నగరము

5. ఉత్పలమాల – వృత్తములో ఈ గణములు వచ్చును.

   A. న, జ, భ, జ, జ, జ,ర  B. స, భ, ర, న, మ, య, వ

   C. మ, స, జ, స, త, త, గ  D. భ, ర, న, భ, భ, ర, వ

6. ఓయి, ఓరి, ఓసి – ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు :

   A. సంబోధన ప్రథమా  B. పంచమీ

   C. చతుర్థీ  D. షష్ఠీ

**II.** కింది వాటికి పదసంబంధాలను రాయండి. **4 × 1 = 4**

7. క, చ, ట, త, ప లు : పరుషాలు : : శ, ష, స, హ, లు : .................

8. ఆకారము × నిరాకారం : : ఆనందం × .................

9. విషము : విసము : : భోజనము : ..................

10. యశము = కీర్తి : : వాణి : ..................

**III.** కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి. **7 × 1 = 7**

11. మొట్ట మొదటి భారతీయ విమాన చోదకుడెవరు?

12. సామెత ఎలా ఏర్పడింది?

13. తల్లిదండ్రుల సేవకొరకు తన జీవితాన్నే అంకితం చేసిన వ్యక్తి ఎవ్వరు?

14. ధర్మరాజు దుర్యోధనుని దుశ్చేష్టలను ఎవరికి విన్నవించాడు?

15. పెద్దన బిరుదము ఏమిటి?

16. వజ్రనాభుడు ఎవరివల్ల వరాలు పొందాడు?

17. త్రిజట దూరంగా ఎందుకు నిద్రించింది?

**IV.** కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : **10 × 2 = 20**

18. మొదటి భారతీయ రోదసీ యాత్రి కుడెవరు? అతడు ఏ దేశం తరపున రోదసీయాత్ర చేశాడు?

19. వైద్యానికి సంబంధించిన సామెతలను తెలపండి?

20. కంబార బాల్యం గురించి రాయండి ?

21. 'అక్కడి నిర్వాహకులే కంట తడి పెట్టారట' ఎందుకు?

22. పెదతండ్రి ఇంటిలో పాండవులు ఎలా మెలిగారు?

23. సూరన కవితా లక్షణాలేమిటి?

24. రైతు శ్రమించే విధాన్ని తెల్పండి?

25. త్రిజట శీలాన్ని వివరించండి?

26. ఎలాంటి ప్రాంతాల్లో మేయకూడదని ఆవు దూడకు చెప్పింది?

27. తమ పథకమంతా రహస్యంగా జరగాలని దుర్యోధనుడు ఎందుకు అంటారు?

**V. కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి. $2 \times 3 = 6$**

28. పింగళి సూరన

29. డా॥ అంతటి నరసింహం

**VI. కింది పద్యపాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెలుపుము. $1 \times 3 = 3$**

30. అడరి మదోద్ధ తత్వమున నద్దనుజుం డెపుడే మరించి పై

**VII. కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి. $1 \times 3 = 3$**

31. రాము రవిలా అందంగా ఉన్నాడు.

**VIII. కింది సామెతలలో ఒక దానిని వివరించండి. $1 \times 3 = 3$**

32. కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా

లేదా

తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు

**IX. కింది వానికి సందర్భములను వివరించండి : $6 \times 3 = 18$**

33. అప్పటినుండి తిరోగమనం అన్న మాటకు చోటేలేదు.

34. గుణములే పూజాస్థానముల ప్రభూ!

35. ఆమె భావోద్వేగం వర్ణనాతీతం

36. వనధి లోపల లంకవడి గూలగంటి

37. మీరెల్లా నాచేతిలోని వార చెప్పనేల ?

38. మాకును చిత్తంబుల మృగయా కేతుక మతిశయిల్లినది.

**X.** కింది పద్యానికి సారాంశమును రాయండి. **1 × 4 = 4**

39. ఓహో కృషీవల ! ఓ కష్టజీవి
జగముల గాల్చు నీ చండాతపమున
గొడుగు పట్టును నీకు గున్న మామిడులు
తలిరువీవన వీచు మలయ మారుతము

**XI.** కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : **1 × 4 = 4**

40. ఆపదలందు . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . సజ్జనాళికిన్

లేదా

ఆకాశంబును . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .
. . . . . . . . . . . . . . . . . . . . . యనంతాభక్త చింతామణీ

**XII.** కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి :
**2 × 4 = 8**

41. దుర్యోధనుని దుష్ట స్వభావాన్ని గురించి తెల్పండి ?

లేదా

'అదృష్టవంతుల కాపదలు సంపదులుగానే పరణ మించును గదా' దీనిని వివరించండి.

42. ఆవు తన దూడకు చెప్పిన హితవచనాలేమిటి?

లేదా

వాత్సల్యం పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి ?

**XIII. కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులను రాయండి : 1 × 4 = 4**

43. ఆంధ్రప్రజల ఆవేశానికి, అకుంఠిత ధైర్య సాహసాలకు, అసమాన త్యాగనిరతికి ప్రతినిధి ప్రకాశం పంతులు అన్యాయాన్ని అక్రమాన్ని ఎదుర్కొనుటలో అతనికి అతడే సాటి అతనివల్ల సహాయమందుకున్నవారే అతనికి ద్రోహం చేశారు. జాతీయ నాయకులు అతనికి సరిగా గౌరవించలేక పోయారు. ఎవరెన్ని విధాల వంచించినా ప్రజలను నమ్మి తన సర్వస్వాన్ని దారపోసిన త్యాగమూర్తి ప్రకాశం. ప్రజలే ప్రకాశం, ప్రకాశమే ప్రజలు అన్న మాటలో అతిశయోక్తిలేదు. ప్రకాశం తండ్రి గోపాల కృష్ణయ్య తల్లి సుబ్బమ్మ. వీరి సంతానంగా 23-8-1872న ప్రకాశంగారి జననం. వల్లూరులో ప్రకాశంగారి ప్రాథమిక విద్యసాగింది. అ, ఆలు దిద్దుకుంటున్న వయసులోనే అల్లరితనానికి పేరు పొందాడు. గుండ్లకమ్మ ఈత, సాముగరిడీలు, రౌడీల సహవాసం, తాలింఖానాలో వ్యాయామం మున్నగు వానిలో దిట్ట అయ్యాడు.

ప్రశ్నలు :

(a) ప్రకాశంగారి తల్లిదండ్రులెవరు? వారి బాల్యం గురించి తెలిపండి.

(b) ప్రజలే ప్రకాశం, ప్రకాశమే ప్రజలు అన్న మాటలో అతిశయోక్తి లేదు. ఎందుకు ?

**XIV. కింది వానిలో ఒకదానికి లేఖ రాయండి. 1 × 5 = 5**

44. మీ పాఠశాలలో జరుపుకొన్న గణతంత్ర దినోత్సవం గురించి వివరిస్తూ మీ మిత్రునికి లేఖ.

లేదా

మీ పాఠశాలలో ఆట మైదానం కల్పించమని కోరురూ ఉన్నత అధికారులకు లేఖ.

**XV. కింది వానిలో ఒక దానికి 15 వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి : 1 × 5 = 5**

45. కుటీర పరిశ్రమలు.

లేదా

దూరదర్శన్